## విలేకరులు కావలెను

హిందుస్థాన్ మీడియా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
9000306455



hindustanmedia333@gmail.com APTEL / 2004 / 19136

# హిందుస్థాన్ మీడియా

తెలుగు దిన పత్రిక

సామాన్యుడి నేస్తం






ఎడిటర్ : తాడెం. ప్రశాంత్ సిద్దిపేట సంపుటి : 1 సంచిక : 11 ఆదివారం , ఏప్రిల్ 26, 2026, పేజీలు - 8 వెల :4/-


## ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం

**- జనగణన తెలంగాణ డైరెక్టర్ తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామన్న తెలంగాణ డైరెక్టర్**

హైదరాబాద్
జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికెరె జనాభా లెక్కల సేకరణ వివరాలను శనివారం మీడియాకు వివరించారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామని ఆమె వెల్లడించారు. ప్రతి నిర్మాణాన్ని లెక్కలోకి తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా అన్నింటి గణన జరుగుతుందని వెల్లడించారు. అలాగే ఒక భవనం లేదా కాంప్లెక్స్‌లో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన మొదలయ్యేలోగా అన్నీ సిద్ధం చేస్తామని తెలిపారు.



### ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ

# చర్చలు ఫలప్రదం..

హైదరాబాద్
తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు తెరపడనుంది. ప్రభుత్వంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో సమ్మెను విరమిస్తున్నట్లు జేఏసీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కనున్నాయి. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రుల బృందం ఆర్టీసీ జేఏసీ నేతలతో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు, ఇతర ప్రధాన డిమాండ్లపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ నేతలు ప్రస్తావించిన అంశాలపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ హామీతో జేఏసీ నేతలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సానుకూల పరిణామంతో ఆర్టీసీ సేవలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి మార్గం సుగమమైంది. సమ్మె విరమణ వార్తతో ప్రయాణికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

- **తెలంగాణలో రేపటి నుంచి రోడ్డెక్కనున్న బస్సులు!**
- **సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం**
- **శనివారం ఉదయం నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ**
- **అధికారికంగా వెలువడనున్న ప్రకటన**



### చర్చలతోనే పరిష్కారం..

## ప్రాణాలు తీసుకోవద్దు

**- ఆర్టీసీ నేతలతో భట్టి విక్రమార్క**

హైదరాబాద్
ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు.

## లోక్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. విజయవాడలోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవలే స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను పరామర్శించిన చంద్రబాబు, ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, విధులకు హాజరు కావాలని ఆకాంక్షించారు.





## మావోయిస్టులకు భారీ దెబ్బ.. 47 మంది లొంగుబాటు

హైదరాబాద్
తెలంగాణలో మావోయిస్టు ఉద్యమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (ఢఖ్గాజ) సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు.

## లోధి ఎస్టేట్‌లో కేజ్రీవాల్ శీష్ మహల్ 2...

### బీజేపీ ఆరోపణలను తిప్పికొట్టిన ఆప్



న్యూఢిల్లీ:
లోధి ఎస్టేట్ ప్రభుత్వ బంగ్లాలోకి ఇటీవల మారిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై మరోసారి బీజేపీ విమర్శలు గుప్పించింది. కేజ్రీవాల్ తన అధికారిక నివాసాన్ని ప్రైవేటు మనీతో లగ్జరీ ఇల్లుగా మార్చుకున్నారని, రెండో శీష్ మహల్ (అద్దాలమేడ) నిర్మించుకున్నారని బీజేపీ ఆరోపణలు చేసింది. అయితే ఆరోపణలను ఆమ్ ఆద్మీ పార్టీ తోసిపుచ్చింది.

నిరాడంబర జీవితాన్ని గడుపుతానని చెప్పిన కేజ్రీవాల్ శీష్ మహల్-2ను నిర్మించుకున్నారని, విలాసవంతమైన జీవితానికి ఆయన అలవాటు పడ్డారని ఢిల్లీ ప్రజాపనుల శాఖ మంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ శనివారంనాడిక్కడ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ ధురంధర్ ఓటర్లు శీష్ మహల్ నుంచి కేజ్రీవాల్‌ను పంపించేయడంతో కేజ్రీవాల్ పంజాబ్‌కు షిఫ్ట్ అయ్యారని, అక్కడ ఒక భవనాన్ని ఆక్రమించుకున్నారని, ఇప్పుడు లోధి ఎస్టేట్‌లో శీష్ మహల్-2న నిర్మించుకున్నారని చెప్పారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.



# ఎత్తిపోతల ఉపకాల్వ భూసేకరణను నిలిపివేయాలి

# అధికారులకు అయినాపూర్ రైతుల వినతి

హిందూస్థాన్ మీడియా , కొమురవెల్లి

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో జే. చొక్కారావు ఎత్తిపోతల పథకం (దేవాదుల) ఉపకాల్వ భూసేకరణపై రైతులు నిరసన గళం విప్పారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో భూ నిర్వాసిత రైతులు తమ అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచారు. ప్రయోజనం శూన్యం.. నష్టమే ఎక్కువ జే. చొక్కారావు ఎత్తిపోతల పథకంలో భాగంగా 'డి-1' (D1) ఉపకాల్వ నిర్మాణానికి ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. అయితే, ఈ కాల్వ వల్ల రైతులకు వచ్చే ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామంలో సాగునీటి వసతి పుష్కలంగా ఉందని, అదనంగా ఈ కాల్వ రావడం వల్ల నీరు జాలువారి పొలాలు చౌడుబారి పాడవుతున్నాయని రైతులు అధికారులకు వివరించారు.



**ఒకే రైతుపై పదే పదే భూసేకరణ భారం కాదా..?**

ఈ సందర్భంగా రైతులు ఒక కీలక అంశాన్ని లేవనెత్తారు. గతంలో జరిగిన వివిధ ప్రాజెక్టుల భూసేకరణలో ఇప్పటికే కొందరు రైతులు మూడు సార్లు తమ భూములను కోల్పోయారని గుర్తు చేశారు. "ఒకే రైతు దగ్గర పదే పదే భూమిని సేకరిస్తే, ఇక మాకు జీవనాధారం ఏం మిగులుతుంది?" అని వారు ప్రశ్నించారు. మిగిలిన కొద్దిపాటి భూమిని కూడా ఈ ఉపకాల్వ కోసం సేకరించడం అన్యాయమని వారు వాపోయారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ సుమారు 51 మంది భూ నిర్వాసిత రైతులు తమ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఆర్ఓ (MRO), ఆర్డీఓ (RDO) ప్రత్యేక అధికారి మరియు ఇరిగేషన్ అధికారులకు అందజేశారు. రైతులకు నష్టం చేకూర్చే ఈ భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన పాలకవర్గం

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా




ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని కన్నాపూర్ తండా సర్పంచ్ మంగి గోవింద నాయక్, ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డ్ మెంబర్స్ శ్రీను, శంకర్, సరోజ, గ్రామపంచాయతీ డెవలప్మెంట్ నిధుల కోసం కలవడం జరిగింది.వారం రోజుల క్రితం గ్రామపంచాయతీ త్రాగునీటి కోసం రెండు బోరు మోటర్లను ఇవ్వడం జరిగింది. జగదాంబ సేవలాల్ టెంపుల్ ప్రహరీ గోడ కోసం నిధులు కూడా త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కన్నాపూర్ తాండ పాలకవర్గం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# తీర్మానం పేపర్‌పైనే... అమలులో శూన్యం

**-చేర్యాలలో ఫుట్‌పాత్‌లపై యథాతథంగా అక్రమాలు**

చేర్యాల, హిందూస్థాన్ మీడియా

ఏప్రిల్ 10న మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో ఫుట్‌పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయం ప్రజలకు తెలిసిందే. ప్రజల భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం అమలు అవుతుందనే ఆశతో పట్టణ ప్రజలు ఎదురు చూశారు. అయితే, రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. పత్రిక ప్రకటనలో స్పష్టంగా ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చినా, ఆ హామీ కేవలం మాటలకే పరిమితమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చేర్యాల పట్టణంలోని ప్రధాన రహదారులపై ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమణకు గురై ఉండటంతో పాదచారులు రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నా, అధికార యంత్రాంగం మాత్రం స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సమావేశంలో చైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు అందరూ పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ, ఆ తీర్మానం అమలులోకి రాకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇప్పటివరకు కనీసం వారికి నోటీసులు జారీ చేశారా? ఎన్ని ఆక్రమణలను గుర్తించారు? తొలగింపు చర్యలు ఎక్కడ ప్రారంభమయ్యాయి? అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం కనిపించడం లేదు. స్థానిక ప్రజలు కూడా ఈ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పేపర్‌లలో మాత్రమే ప్రకటనలు ఇస్తూ, వాస్తవంగా చర్యలు తీసుకోకపోతే ప్రజల ప్రాణాలకు ప్రమాదం తప్పదని వారు చెబుతున్నారు. పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు ఇలా ఆక్రమణకు



పురపాలక సంఘ కార్యాలయం, చేర్యాల

సిద్దిపేట జిల్లా.

నోటీస్

విషయం: అత్యవసర నోటీసు (ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు – 1 రోజు గడువు).

గురైతే, ప్రజలు ఎలా సురక్షితంగా నడవగలరని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సమావేశాల్లో తీర్మానాలు చేయడం మాత్రమే కాకుండా, వాటిని కచ్చితంగా అమలు చేయడం ద్వారానే ప్రజల నమ్మకం పొందవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జొన్నల కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యేకు వినతి



ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలో జొన్నల కోనోగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నివాసంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు వరితో పాటు జొన్న పంట ను అధికంగా సాగు చేయడంతో పండిన జొన్న పంటను కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని,రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.ఇట్టి విషయంపై ఎమ్మెల్యే స్పందించి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలో జొన్నల కోనోగోలు కేంద్రం ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, సయ్యద్ ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

# దురాక్రమణ, యుద్ధ భారాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం

**-140వ మే డే పోస్టర్ల ఆవిష్కరణ**

హిందూస్థాన్ మీడియా, నిజామాబాద్ ఏప్రిల్ 25:

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 140 వ మేడే పోస్టర్లను శ్రామిక భవన్, కోటగల్లీలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో 8 గంటల పనిదినాల అమలు కోసం, పనికి తగ్గ వేతనంకై, పెట్టుబడిదారుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అని అన్నారు. ఆనాడు కార్మిక నాయకుల త్యాగం, వారి పోరాట ఫలితమే నేడు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని దినం అమలవుతుందన్నారు. కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. పశ్చిమాసియా దేశాలలోని ఆయిల్ సంపదపై కన్నేసిన అమెరికా సామ్రాజ్యవాద దేశం ఇజ్రాయిల్ తో జతకట్టి ఇరాన్ పై యుద్ధం చేస్తుందన్నారు. ఈ యుద్ధ ప్రభావం వల్ల దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడి పేద, మధ్యతరగతి ప్రజలపై, ముఖ్యంగా కార్మికవర్గంపై భారాలు పెరిగాయన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై, యుద్ధాలకు వ్యతిరేకంగా పెరుగుతున్న శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోట్లు రద్దయ్యే వరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు కిరణ్, రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి వాడకం పై తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి

**-ఎస్పీ అఖిల్ మహాజన్**

ఏప్రిల్ 25 ఆదిలాబాద్ హిందూస్థాన్ మీడియా



ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు,అనుమానిత నేరస్తులపై అర్ధరాత్రి ప్రత్యేకతనిఖీలు నిర్వహించారు, ఇందులో భాగంగా 60 మందిని తనిఖీ చేశారు,అందులో గంజాయి సేవించినందుకు 15 మందిపై కేసులు నమోదయినట్టు ఆయన తెలిపారు, గంజాయి సాగు, అమ్మకం, రవాణా లపై తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.యువత మాదకతవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సహకారంతో వ్యసన విముక్తి సహాయం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు బలి కావద్దని ఆయన హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే నివేదించడానికి పోలీసులను సంప్రదించాలని ఆయన అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు మాదకద్రవ్య రహిత జిల్లా కోసం కట్టుబడి ఉంటారని ఆయన చూపించారు.

# ఆర్టీసీ బస్టాండ్ స్థలం కాంగ్రెస్ కార్యాలయానికా

హిందూస్థాన్ మీడియా, నిజామాబాద్ ఏప్రిల్ 25:

నిజామాబాద్ నగరంలో ప్రజల అవసరాల కోసం ప్రతిపాదించిన ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించడాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలను పూర్తిగా పక్కనబెట్టి కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం అత్యంత విలువైన ప్రభుత్వ భూమినీ దుర్వినియోగం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి నిదర్శనమని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాలకు భూమిని కేటాయించడానికి బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేఖం కాదు కానీ నగరంలోనే కోట్ల రూపాయల విలువైన మరియు ఇదివరకే ప్రజల అవసరాల కోసం ప్రతిపాదించినటువంటి భూమిని అప్పనంగా కొట్టేయ్యడానికి మేము వ్యతిరేఖం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాజిరెడ్డి గోవర్ధన్ గారు ఆర్టీసీ చైర్మన్ గా ఉన్నప్పుడు నిజామాబాద్ నగరంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని, ఆధునిక సదుపాయాలతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆర్ అండ్ బీ స్థలాన్ని గుర్తించి ప్రతిపాదించామని ,అలాగే బస్టాండ్ నిర్మాణము కోసం 20 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిగాయని తెలిపారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత అదే స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రజలకు అత్యవసరమైన రవాణా సదుపాయాలను పక్కనబెట్టి, పార్టీ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ అసలు వైఖరిని బహిర్గతం చేస్తోందని విమర్శించారు.జిల్లా కేంద్రంలో బస్టాండ్ కోసం ప్రత్యామ్నాయ స్థలం లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు చర్య అని అన్నారు. ఈ కేటాయింపుల వెనుక వాణిజ్య వ్యాపారా ప్రయోజనాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పార్టీ కార్యాలయం పేరు మీద కమర్షియల్ కంప్లెక్స్ నిర్మించి వ్యాపారం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. నిజామాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం అత్యవసరమని, ఆ స్థలంలో ప్రజలకు కావాల్సింది అత్యాధునిక ఆర్టీసీ



బస్టాండ్ కానీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కంప్లెక్స్ కాదు అని అన్నారు.ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, ఆ స్థలాన్ని తిరిగి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రజా ఆస్తులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, వాటిని పార్టీ అవసరాలకు వినియోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కొత్తపల్లి గ్రామం లో మలేరియా వ్యాధి పై గ్రామ ప్రజలకు అవగాహన

జనగామ హిందూస్థాన్ మీడియా,ఏప్రిల్ 25:



కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదెపాక విష్ణుకుమార్, అధ్యక్షతన ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మలేరియా వ్యాధిపై గ్రామసభ నిర్వహించి, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు, వాటి నివారణ గురించి, అదేవిధంగా నీరు నిల్వ ఉండకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే చోట బ్లీచింగ్ పౌడర్ వేసుకోవాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీనివాసచారి,వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.హెచ్.బి కార్మికురాలికి మెరుగైన వైద్యం అందించాలి

**-ఉస్మానియా ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం**



ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

కామారెడ్డిలోని పి.ఎం.హెచ్.బి కేంద్రంలో శనివారం మధ్యాహ్నం కందిపప్పు వండుతుండగా దాల్ కుక్కర్ ప్రమాదవశాత్తు పే లి కల్పన అనే కార్మికురాలు కాలిన గాయాలకు గురైన ఘటనపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తక్షణమే స్పందించారు. విషయం తెలుసుకున్న వెంటనే కలెక్టర్ కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రమాదంలో గాయపడిన కల్పనకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. ఆమెను వెంటనే హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, నిపుణులైన వైద్యులతో చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి" అని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ప్రభుత్వ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, వంట గదుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ కమిటీల ఇష్టారాజ్యం?

**-అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఇళ్ల కేటాయింపు ఆరోపణలు**



ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ పథకం ద్వారా సొంత స్థలం ఉన్న పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణానికి సహకారం అందిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన పేదలను పక్కనపెట్టి, అనర్హుల పేర్లను జాబితాలో చేర్చి ఫైనల్ చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై కొందరు అధికారులు స్పందిస్తూ, ఎంపిక ప్రక్రియలో తమ చేతుల్లో అధికారం లేదని, నిర్ణయాలు ప్రధానంగా కమిటీ చేతుల్లోనే ఉన్నాయని పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో అనర్హులకు ఇళ్లు కేటాయించారని కొందరు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, సమస్య పరిష్కారంలో స్పష్టత లేకపోవడం పై అసంతృప్తి వ్యక్తమవుతోంది. అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు పారదర్శక సర్వే నిర్వహించి, నిజంగా అవసరమైన పేదలకు ఇళ్లను కేటాయించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## భూమి అంశంపై పూర్తి నివేదికను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సమర్పిస్తాం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా హిందూస్థాన్ మీడియా ఏప్రిల్ 25

గీసుకొండ మండలం సూర్య తండ గ్రామానికి చెందిన అజ్మీర రామ్ దాన్ కుటుంబానికి సంబంధించిన భూమి వివాదంపై పూర్తి స్థాయి నివేదికను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామ శివారులో ఉన్న అసైన్డ్ భూమికి సంబంధించి కుటుంబ తగాదాల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు అందడంతో, కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత భూమిని అధికారులు పరిశీలించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూమికి సంబంధించిన అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, ఫిర్యాదుదారులు మరియు కొనుగోలుదారుల వాంగ్మూలాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమి కావడంతో, ఎవరైనా చట్టవిరుద్ధంగా కొనుగోలు లేదా విక్రయం చేసినట్లు తేలితే, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, అక్రమంగా ఇతరులు అక్రమణ లేదా కొనుగోలు చేసినట్లు రుజువైతే, ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ అంశంపై పూర్తి నివేదికను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సమర్పించి, కమిషన్ నిర్ణయం ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# యువత.... నీ పయనం ఎటువైపు..? ఆశల వారధులు ఆత్మహత్యల బాటపడితే ఎలా..?





ప్రేమ పేరుతో కరిగిపోతున్న ప్రాణాలు.. మత్తులో మునిగిపోతున్న భవిష్యత్తు.!

నవ మాసాలు మోసి, కని పెంచి తమ రక్త మాంసాలను ధారపోసి ఒక బిడ్డను ప్రయోజకుడుని చేసేందుకు తల్లిదండ్రులు పడే తపన వర్ణనాతీతం. తల్లిదండ్రులు కడుపు కట్టుకొని చిన్నప్పటి నుండి పిల్లలను చదివిస్తారు తమ జీవితం ఎలా ఉన్నా తమ సంతానం మాత్రం రేపు సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉండాలని గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని అహర్నిశలు శ్రమిస్తారు. కానీ నేడు ఆ ఆశల పునాదులపై నిర్మించబడిన భవిష్యత్తు పేకమేడలా కూలిపోతుంది విద్యాబుద్ధులు నేర్చుకొని దేశానికి వెన్నెముకగా నిలవాల్సిన యువత మత్తుపదార్థాలకు ఆకర్షణలకు లోనై తమ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. ప్రేమ పేరుతో మొదలైన అనుబంధాలు భావోద్వేగాల తుఫానులో చిక్కుకొని చివరకు ప్రాణాలను బలిగొంటున్నాయి. ఒకప్పుడు జీవితాన్ని నిర్మించడానికి పోరాడిన యువత ఇప్పుడు చిన్న నిరాశకే జీవితాన్ని వదిలేయాలనే స్థితికి చేరుకోవడం సమాజానికి తీవ్రమైన హెచ్చరిక..

ఈ ప్రేమ అనేది పవిత్రమైన అనుభూతి.. కానీ అది పరిపక్వతతో బాధ్యతతో కలిసినప్పుడు మాత్రమే జీవితాన్ని అందంగా మార్చగలదు. జీవితం అంటే ఏమిటో తెలియని వయసులోనే ప్రేమలో పడటం, ఇంట్లో కాదన్నారని క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవడం చాలా దారుణమైన విషయం.నువ్వు లేక నేను బ్రతకను అనే మాటలు వినడానికి గొప్పగా అనిపించవచ్చు కానీ ఆ మాటల వెనుక జీవితం విలువ తెలియని అమాయకత్వం దాగి ఉంటుంది. జీవితం ఒక వ్యక్తి చుట్టూ తిరిగేది కాదు, అది అనేక సంబంధాలు, అనేక ఆశలు అనేక అవకాశాలతో నిండిన ప్రయాణం.

**మత్తు కోరల్లో మల్లెలాంటి జీవితాలు..!**

ఇదిలా ఉంటే మరొక నిశ్శబ్ద విపత్తు అతిపెద్ద మహమ్మారి మత్తు యువతను పట్టిపీడిస్తోంది.నగరాల నుంచి పల్లెల వరకు డ్రగ్స్, గంజాయి, మద్యం యువతను బానిసలుగా చేసుకుంటున్నాయి. మొదట సరదాగా ఒక్కసారి ప్రయత్నిద్దాం అని మొదలై ఆ తర్వాత అలవాటవుతుంది .చివరకు వ్యసనంగా మారి ప్రాణాలను బలిగొంటున్నాయి. ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రభుత్వం పోలీసులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించిన మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి అని పదే పదే హెచ్చరించిన ప్రతి కళాశాలలో పోలీసులు స్వయంగా వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చిన యువతలో కొంతమంది మాత్రం మళ్లీమళ్లీ అదే తప్పును చేస్తున్నారు ఇది కేవలం నిర్లక్ష్యం కాదు ఇది బాధ్యతాలేమి అవగాహన లోపం తాత్కాలిక మోజు.

ఇక సోషల్ మీడియా మరోవైపు యువతను ఒక కల్పిత ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. ఇతరుల జీవితాలను చూసి తమ జీవితాన్ని తక్కువగా భావించడం, ప్రేమను ఒక ట్రెండ్ గా చూడడం, సంబంధాలను లోతుగా అర్థం చేసుకోకపోవడం, ప్రస్తుత సమాజంలో విలువల కంటే విలాసాలకే ప్రాధాన్యత పెరగడం, శ్రమ పడకుండా అన్ని సులభంగా రావాలని కోరుకోవడం, వైఫల్యం ఎదురైనప్పుడు కృంగిపోవడం వంటివి యువతను బలహీనంగా మారుస్తుంది. ఈ పరిస్థితికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్నకు ఒక్క సమాధానం ఉండదు. కుటుంబంలో సంభాషణలు తగ్గిపోవడం, విద్యా వ్యవస్థ ఒత్తిడి, సమాజంలో మారుతున్న విలువలు, యువతలో పెరుగుతున్న అసహనం .. ఇవన్నీ కారణాలు కలిసి ఈ సమస్యను మరింత తీవ్రమవుతున్నాయి.విద్యా వ్యవస్థ కూడా కేవలం మార్కుల వేటలోనే ఉంది తప్ప నైతిక విలువలను జీవిత పాఠాలను నేర్పడంలో విఫలమవుతుంది.

**యువత ఇప్పటికైనా మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైంది.**

మీకు దక్కిన డిగ్రీలు, మీరు సంపాదించే డబ్బు కంటే మీ ప్రాణం విలువైంది. మీకు సమస్య ఎదురైనప్పుడు పరిష్కారం మత్తు లేదా మరణం కాదు..!

తల్లిదండ్రులతో చర్చించండి, మీ మనసులోని బాధను కన్నవారితో పంచుకోండి, మీ తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూడటమే మీ మొదటి లక్ష్యం కావాలి. గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్చుకోవాలి. నిన్ను ప్రయోజకుడుని చేసేందుకు నీ తండ్రి కార్చిన చెమట చుక్కలకు, నీ తల్లి పడిన ప్రసవ వేదనకు నువ్విచ్చే బహుమతి ఆత్మహతేనా..! ఆలోచించు నీ వెనుక ఒక కుటుంబం ఉంది. నీకోసం వేచి చూసే కళ్ళు ఉన్నాయి . నీ తెలివితేటలను, శ్రమను దేశాభివృద్ధికి వాడు. ప్రేమే జీవితం కాదు,జీవితంలో ఒక భాగం మాత్రమే. ప్రేమ విఫలం అయితే మీ తల్లిదండ్రుల జీవితాలను చీకటిలో నెట్టడం సరైనదా..?ఒక మత్తు కోసం మీ భవిష్యత్తును మీరే నాశనం చేసుకోవడం అవసరమా..?.

మనోబలం -- నీ అసలైన కవచం

-నేటి యువతలో మేధస్సు పెరుగుతోంది కానీ, మానసిక స్థైర్యం తగ్గుతోంది. ఒక్క చిన్న ఫెయిల్యూర్ ఎదురైతే చాలు.. ప్రపంచమే అంతమైపోయిందన్నట్లు కుంగిపోతున్నారు.

- ఓటమి అనేది ముగింపు కాదు, అది గెలుపుకు పునాది. ప్రపంచాన్ని జయించిన ఏ మహానుభావుడూ మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించలేదు.

- సమస్యే చిన్నది.. నీ జీవితం చాలా పెద్దది: పరీక్షలో మార్కులు తగ్గినా, ప్రేమలో విఫలమైనా, ఉద్యోగం రాకపోయినా.. అవన్నీ జీవితంలో కేవలం మజిలీలు మాత్రమే. ప్రయాణం ఇంకా చాలా ఉంది. నీ సమస్యను నీకంటే గొప్పగా ఎవరు ఎదుర్కోగలరు?

- మనం పుట్టినప్పుడు ఒంటరిగా పుట్టవచ్చు.. కానీ పెరిగే కొద్దీ ఎందరో వ్యక్తుల ఆశలు మనపై ఉంటాయి.

- నీవు చిన్నప్పుడు నడవలేనప్పుడు చేయి పట్టి నడిపించిన నీ తండ్రికి.. ఆయన నడవలేని వయసులో నీవు చేతికర్రలా మారాలి.

- ఈ దేశానికి నీలాంటి మేధావులు, శక్తివంతులు కావాలి. నీవు ఒక ఆత్మహత్యతో నీ కథను ముగిస్తే.. ఈ సమాజం ఒక గొప్ప విజేతను కోల్పోయినట్లే.

మనశ్శాంతి -- నీలోనే ఉంది. మత్తులోనో, మొబైల్ ఫోన్లలోనో వెతుక్కునే ఆనందం క్షణికం.క్రియేటివిటీపై దృష్టి పెట్టు. సంగీతం, ఆటలు, పుస్తక పఠనం లేదా నీకు నచ్చిన కళ ఏదైనా సరే.. నీ మనసును ప్రశాంతంగా ఉంచే అలవాట్లను పెంచుకో.నీకంటే కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసి చూడు.. నీ బాధ ఎంత చిన్నదో నీకే అర్థమవుతుంది.

-నీవు చనిపోతే నీ సమస్య తీరిపోదు.. నీ చుట్టూ ఉన్నవారికి తీరని వేదన మిగిలిపోతుంది. ఆత్మహత్య పిరికితనం.. పోరాడటం వీరత్వం.

ఇప్పటికైనా స్వేచ్ఛగా అవగాహనతో జీవించండి .ఆనందాన్ని వెతకండి, కానీ అది మత్తులో కాదు ..మీ లక్ష్యాల్లో...

# కామారెడ్డి నియోజక అభివృద్ధిపై ఎమ్మెల్యే కలెక్టర్ సంయుక్త సమీక్ష

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ "రైతే రాజు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలి" అని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ కి సూచించారు. "ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలి. 'బడిబాట' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి" అని పిలుపునిచ్చారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే




మరమ్మతులు చేపట్టాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరిపడా మంచినీరు అందించాలి" అని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి చేరేలా చూడాలి" అని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తే కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# అప్పుల ఉరితాడులో మరో రైతు బలి

**-గర్గుల్ గ్రామంలో విషాదం**

**-వ్యవసాయం కోసం చేసిన అప్పులు భారమై ప్రాణాలు కోల్పోయిన భాస్కర్ రాజు**

**-భార్య, ఇద్దరు చిన్నారులను అనాథలుగా విడిచిపెట్టి కన్నుమూసిన కుటుంబ పోషకుడు**

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో అప్పుల ఉరితాడులో మరో రైతు బలైన విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రాజు వ్యవసాయాన్ని మెరుగుపరచాలనే ఆశతో తన పంట పొలాల్లో పలుమార్లు బోర్లు వేయించగా, వాటి కోసం తీసుకున్న అప్పులు క్రమంగా లక్షల్లోకి చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే వరుసగా పంటలు ఆశించిన దిగుబడి ఇవ్వకపోవడం, వ్యవసాయ ఖర్చులు పెరగడం, ఆదాయం లేక అప్పులు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో భాస్కర్ రాజు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురయ్యారు. రోజురోజుకు అప్పుదారుల ఒత్తిడి పెరుగుతుండటంతో కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన చెందిన ఆయన, చివరకు మనోవేదనతో బలవన్మరణానికి పాల్పడినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గుండెలవిసేలా విలపించగా గ్రామమంతా శోకసంద్రంగా మారింది. మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి ఎస్సై రంజిత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భాస్కర్ రాజుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం, పెరుగుతున్న అప్పులు, బోర్ల ఖర్చులు మరో కుటుంబాన్ని రోడ్డున పడేసిన ఈ ఘటన



రైతుల దయనీయ పరిస్థితిని మరోసారి బహిర్గతం చేసింది. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

# సొంతింటి కల నేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జూపల్లి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి జూపల్లి భూమిపూజ





కొల్లాపూర్ ఏప్రిల్ 25 హిందూస్థాన్ మీడియా :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, బడుగుబలహీన వర్గాల కలను నిజం చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి జూపల్లి బోడ బండ తండాలో మంజూరైన 35 ఇళ్లలో 3 ఇళ్లకు, అలాగే ఎల్లూరు గ్రామంలో మంజూరైన 39 ఇళ్లలో 3 ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ గూడు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.22,500 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ప్రస్తుత బడ్జెట్ లో రూ.5,500 కోట్లను కేటాయించిందని చెప్పారు, అంతకు ముందు కొల్లాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఆధునిక సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడమే దీని ఉద్దేశమని చెప్పారు. అనంతరం పెంట్లవెల్లి, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజవుగా జరగాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఏప్రిల్ 25యాదాద్రి భువనగిరి హిందూస్థాన్ మీడియా



రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని పరిశీలంచిన జిల్లా కలెక్టర్ . ఈ మార్కెట్ యార్డ్ లో ఎన్ని సెంటర్ లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మార్కెట్ యార్డ్ కి ఎంత మొత్తం ధాన్యం వచ్చిందని, కొనుగోళ్లు ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుందనీ.ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేసారనీ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంత ధాన్యం ఉందని తెలుసుకున్నారు.రోజు వారీగా సరిపడా లారీలు వస్తున్నాయా అని ఆరా తీశారు.ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలనీ. ఎక్కువ మంది హమాలీలను తీసుకొచ్చి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలి అన్నారు. రైతులు ఎవరు తక్కువ ధరకు అమ్మి నష్ట నష్ట పోవద్దన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం అనుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దోమల వృద్ధి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ఏప్రిల్ 25 చెన్నూర్ హిందూస్థాన్ మీడియా :



దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నిరోధించేందుకు దోమల వృద్ధిని అరికట్టాలని,ఇందు కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం ఊరు మందమర్రి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారులు సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్ లతో కలిసి హాజరై కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నిరోధించవచ్చని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, వర్షాకాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి, ఆయిల్ బాల్స్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధులను నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని,ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువలలో చెత్తాచెదారం తొలగించాలని తెలిపారు. మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కిట్ల ద్వారా చర్యలు చేపట్టి, ఉచిత మందుల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణ కొరకు పని చేసి ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిహెచ్‌ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నామ్ దేవ్,అల్లాడి శ్రీనివాస్, వైద్యాధికారులు, వైద్యులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్ వినతి పత్రం



ఏప్రిల్ 25 దండేపల్లి హిందూస్థాన్ మీడియా

దండేపల్లి మండలంలోని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా నాయకులు గోపతి రాజయ్య ఆధ్వర్యంలో దండేపల్లి ఎమ్మార్వో ఆఫీసులో లో డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు శనివారం యాసంగిలో రైతులు కాయ కష్టం చేసి పండించుకుని వరి కోతలు మొదలు పెట్టి ఈప్పటికి 20 రోజులు దాటిన వరికుప్పలు అరపెట్టుకొని ఏదిరి చూస్తున్నప్పటికి తూకం ఏయ్యటం లేదు వేంటనే తూకం మొదలు పెట్టి రైతులను ఆదుకోవాలని వినతి పత్రం ఇయ్యటం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబడి సురేందర్ వెల్గనూర్ సర్పంచ్ మానస,తులసి కన్నెపల్లి మాజీ సర్పంచ్,రజిని సురేందర్,మాజీ ఉపసర్పంచ్ దుమ్మని సత్తయ్య, టేక్మాట్లా గురువయ్య,నాయకులు గుర్రం రాజన్న,మల్యాల రమేష్, చెంద్రమోగిలి తతితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత పై ఫైర్ సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణలు చెప్పాలి

-గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

ఏప్రిల్ 25 వరంగల్ హిందూస్థాన్ మీడియా



వరంగల్ తూర్పు కల్వకుంట్ల కవిత పార్టీ పెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్రంగా ఖండించారు నీ కుటుంబ కలహాలతో ఆస్తి పంపకాలలో తేడాలు వచ్చి మీరు మీరు కొట్టుకొని బయటికి వచ్చిన నువ్వు ఢిల్లీలో లిక్కర్ స్కామ్ లో జైలుకి వెళ్లిన నువ్వు సీఎం రేవంత్ రెడ్డి ని కర్కోటకుడు హిట్లర్ మూర్ఖుడు అనడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాము నీకు దమ్ము ధైర్యం ఉంటే మొన్న పార్లమెంట్లో మహిళా బిల్లు మీద అమర నిరాహార దీక్ష ఎందుకు చేయలే నీకు బీసీల మీద ప్రేమ ఉంటే 42% రిజర్వేషన్ మీద ఢిల్లీలో అమర నిరాహార దీక్ష కూర్చున్నాక అప్పుడు నువ్వు బీసీల గురించి మాట్లాడు నువ్వు దళితుల మీద ప్రేమ ఉన్నట్టు నటిస్తున్నావు నీకు నిజంగా దళితుల మీద ప్రేమ ఉంటే నీ కొడుకును దళితురాలికిచ్చి పెళ్లి చెయ్ నీకు మైనార్టీల మీద ప్రేమ ఉంటే బుర్జ్ ఖలీఫా దుబాయ్ లో నీ ఆస్తులను అమ్మి మైనార్టీలకు పంచు ఢిల్లీలో లిక్కర్ స్కామ్ లో కొన్ని కోట్లు సంపాదించి డబ్బు గురించే జైలుకుపోయి శిక్ష అనుభవించి కేసును కొట్టించడానికి బిజెపి నాయకుల కాలు మొక్కి మొక్కిన నువ్వు కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్నావా నువ్వు కాంగ్రెస్ పార్టీలో చేర్చానని బారసారాలు నడిపితే నిన్ను ఎవరు పట్టించుకోలేదు అన్ని పార్టీలు తిరిగి ఏ పార్టీల అవకాశమయినప్పుడు నువ్వు ఒక కొత్త పార్టీ పెట్టి తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలను మోసం చేయడానికి నాటకం నీకు దమ్ము ధైర్యం ఉంటే నువ్వు రేపు ఎలక్షన్లలో ఒంటరిగా పోటీ చేయాలి నీ యొక్క పార్టీకి రేపు ఎలక్షన్లో అభ్యర్థులే కరువైతారు రేపు నువ్వు ఏదో ఒక సీటు గురించి ఒక పార్టీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నావు నిరుద్యోగులకు 4 లక్షల ఉద్యోగాలంటూ నువ్వు చేసిన వాక్యాలు 4 లక్షల ఉద్యోగాలు ఏ డిపార్ట్మెంట్ లో ఎన్ని ఉద్యోగాలు వాటికి ఎన్ని లక్షల బడ్జెట్ అనేది బహిరంగంగా చెప్పాలి విద్య వైద్యం ఇంకా తదితర అంశాలపై నువ్వు చేసిన వాక్యాలు వాటి మీద నీకు స్పష్టత ఉంటే అవి బహిరంగంగా చెప్పాలి ఫస్ట్ నువ్వు నీ అక్రమంగా సంపాదించిన ఆస్తులన్నీ ఇప్పుడు ఆర్టీసీ కార్మికులు చేసే సమ్మెకు వారి యొక్క కోరికలకు నీ ఆస్తులను వారికి రాసి ఇవ్వాలి అప్పుడే నిజమైన బిఆర్ఎస్ పార్టీ మీద అయితది అంతేగాని తప్పుడు వాక్యాలు చేయడం రాజకీయాల గురించి పదవుల గురించి అబద్ధాలు ఆడడం మానుకోవాలి త్వరలో మహిళలు బీసీలు,ఎస్సీలు,ఎస్టీలు మైనార్టీలు తగిన బుద్ధి చెప్తారని వెంటనే కాంగ్రెస్ పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్,సోలో జహీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారి

-జిల్లా కలెక్టర్ హరిత



ఏప్రిల్ 25 ఆసిఫాబాద్ హిందూస్థాన్ మీడియా

జిల్లాలో 252 జి ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అంధజేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమావేశానికి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...2026 సవత్సరము నకు గాను కమిటి ఆద్వర్యంలో మొదటి విడతలో 94 నూతన అక్రిడిటేషన్ కార్డులు మంజూరి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అక్రిడిటేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని తెలిపారు.అక్రిడిటేషన్ కార్డు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు 252 జి ఓ లో పేర్కొన్న అవసరమైన దృవ పత్రాలను సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఎస్ సంపత్ కుమార్,జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రహమాన్,రవి నాయక్, తుకారాం,సంతోష్,ప్రకాష్ గౌడ్, చందు,ఆబిద్ అహ్మద్,వినయ్ కుమార్,బి రాజు,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో గోల్డ్ మెడల్ సాధించిన నవ్యశ్రీ

-అభినందించిన జనసేన పార్టీ నాయకులు



ఏప్రిల్ 25 మందమర్రి

పట్టణానికి చెందిన తమ్మిశెట్టి నవ్యశ్రీ ఎంబిబిఎస్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. నవ్య శ్రీ సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యుల తో పాటు పట్టణ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్,రాష్ట్ర యువజన విభాగం హడక్ కమిటీ మెంబర్ మాయ రమేష్, పిట్టల సుధాకర్ నవ్యశ్రీ ని శనివారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృషి,పట్టుదల,నిరంతర శ్రమ వల్ల ఈ గొప్ప విజయాన్ని సాధించిందని వారు ప్రశంసించారు. నవ్యశ్రీ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. యువతకు ఆమె ఒక ప్రేరణగా నిలుస్తుందని, ప్రతిభావంతులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని వారు పేర్కొన్నారు. మందమర్రి పట్టణానికి మంచి పేరు తీసుకువచ్చిన నవ్యశ్రీ కి స్థానిక ప్రజలు, స్నేహితులు ప్రశంసించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

-ఎల్లారెడ్డిపేట మండలంలో కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లుల పరిశీలన

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ఏప్రిల్ 25 రాజన్న సిరిసిల్ల జిల్లా హిందూస్థాన్ మీడియా



రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.రైస్ మిల్లుల్లో తనిఖీ ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ లలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు.

## జనాభా లెక్కల నమోదుపై అవగాహన సదస్సు



ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా

దేశ వ్యాప్తంగా చేపడుతున్న జనాగణన జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలని అలాగే స్వీయ గణన ద్వారా మీ పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. తహశీల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మన గ్రామం,మన రాష్ట్రం,మన దేశం,అభివృద్ధి చెందాలంటే ముందుగా జనాభా లెక్కల నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావాలని అలా పూర్తి కావాలి అంటే ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండి జనగణనకు సహకరించాలని కోరారు దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలన్నారు అలాగే స్వీయ గణన అనగా ఆన్లైన్ లో మీకు సంబందించిన పూర్తి వివరాలను అనే వెబ్సైట్ లో మిరే నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు ఆన్లైన్ లో జన గణన నమోదు చేసుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని అన్నారు.మీ కుటుంబ వివరాలు ఫోన్ నెంబర్, జిల్లా,పట్టణం,గ్రామం,పిన్ కోడ్,వివరాలతో పాటు మీ ఇంటి వివరాలు,ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని అలాగే ఇంటి వద్ద లొకేషన్ ఆన్ చేసి అ స్థలంలో రెడ్ మార్క్ చేసిన అనంతరం సబ్మిట్ చేయాలని ఆ తర్వాత మీకు ఒక ఐడి నంబర్ వస్తుందని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఎస్ఈ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని అన్నారు.దేశ జనాభా లెక్కలు అంటే వట్టి లెక్కలు కావని మన అభివృద్ధి కి పునాది అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ ఎం పి ఓ సుధాకర్ ఎస్సై అనిల్ ఆర్ ఐ లు ప్రశాంత్ సత్యనారాయణ లతోపాటు మండలానికి చెందిన సర్పంచులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దు చేయాలి

-ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిషత్ అధికారికి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దు చేయాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ అవగాహన లేని ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దుచేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని తెలిపారు ఇందిరమ్మ మొదటి విడతలో 107 ఇండ్లు మంజూరు అయితే అందులో అన్ని విధాలుగా అర్హత ఉన్నప్పటికీ ఒక్కటంటే ఒక్కటి కూడా మాదిగ సామాజిక వర్గానికి రాలేదని ఈ విషయంపై పలుమార్లు అధికారులను అడిగితే లిస్ట్ ఫైనల్ చేసేది ఇందిరమ్మ కమిటీ అని మాకు సంబంధం లేదు అని చెబుతున్నారు మా సామాజిక వర్గానికి 20 సంవత్సరాల నుండి ఇల్లు లేక శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ లో కూడా మాకు నిరాశ మిగిలింది ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకోవడం తప్ప నిరుపేద ప్రజలకు చేసింది ఏమీ లేదు ఏ ప్రతిపాదికన ఇందిరమ్మ కమిటీ వేశారు ఇప్పుడు ఉన్న ఇందిరమ్మ కమిటీ కి ఏమాత్రం అవగాహన లేదు సామాజిక న్యాయం పాటించడం లేదు కేవలం వారికి ముడుపులు అందించిన పేర్లు మాత్రమే లిస్టులో వస్తున్నాయి తక్షణమే ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి స్థానిక వార్డు సభ్యులచే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులకు ఇల్లు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## హిందూ సమ్మేళన సమితి ఏర్పాటు

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా




మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన హిందూ సమ్మేళన సమితి నూతన కార్యవర్గాన్ని ఏకంగా ఏన్నుకున్నారు, హిందూ ధర్మ పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించాలని లక్ష్యంతో ఈ కమిటీని ప్రముఖుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, సమితి ముఖ్య సలహాదారులు పురం రాజమౌళి గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యరు, అధ్యక్షులు చల్లా లక్ష్మణ్, ఉపాధ్యక్షులు రెడ్డి గారి నరేందర్ రెడ్డి, గొల్ల రమేష్, ముదాం సంజీవ్, సామ భరత్ రెడ్డి, అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా లింగాల రాజబాబు గౌడ్, కార్యదర్శులు వడ్లూరు అశోక్,నాగర్తి భూమి రెడ్డి, పుట్ట నవీన్,కార్తీక్ రెడ్డి, కోశాధికారి పెద్ద లచ్చు గారి చంద్రశేఖర్, సహా కోశాధికారి బల్యాల వెంకట నరసింహులు బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు,స్థానిక ప్రజలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు, హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు ధార్మిక కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈసందర్భంగా తెలిపారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు...
-మెదక్ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా





ధాన్యం విక్రయాల లో అపోహలు నమ్మవద్దని రైతులు పండించిన పంట చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేట, కొత్తపల్లికుర్తివాడ, నాగసాన్ పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ధాన్యం విక్రయ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ప్రతి రైతు ధైర్యంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఇది ప్రజల ప్రభుత్వ మని పేర్కొన్నారు. రైతులుదళారు లను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కొంపల్లి లో నిర్వహిస్తున్న గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచులు పావని నరేందర్గౌడ్, ఏసు, శ్రీధర్, పాపయ్య, నాయకులు మల్లప్ప, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నరేందర్గౌడ్, మురళి, కిష్టయ్య, సంగమేష్, గౌస్, సతీష్, నాని, రాజశేఖర్, తో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు రైతులు తదితరులు ఉన్నారు.

# కొంపల్లిలో వైభవంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం







-గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.
-మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా

పాపన్నపేట్ మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని గ్రామదేవతలు శ్రీ దుర్గాదేవి, పెద్దమ్మ తల్లి, గంగమ్మ దేవి, భూలక్ష్మి దేవి, నవగ్రహ, పోచమ్మ దేవి, నల్లపోచమ్మ దేవి, కాళికా దేవి, ఎల్లమ్మదేవి, లింగామయ్య కాటమయ్య దేవతల విగ్రహాల త్రయాహీనక యాగ ప్రతిష్ఠాపన పూజలు, హోమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా, శాంతి సమృద్ధులతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంప్రదాయాలు, ఆచారాలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలని, గ్రామదేవతల పూజలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కొంపల్లి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవార్ల కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుకంటి పాపయ్య ఉప సర్పంచ్ పెంటయ్య, పాపన్నపేట మండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు తిరుపతి రెడ్డి, సోములు, వెంకటేశం, అంథోని బద్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి స్త్రీలు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా

నర్సంపేట పట్టణం పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం పోషణ పక్వాడా ముగింపు సందర్భంగా..సిడిపిఓ మధురిమ అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే పోషక ఆహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింత స్త్రీలు, వారి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఒక పూట భోజనంతోపాటు, పాలు, గుడ్లు అందిస్తున్నారని అన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు..నర్సంపేట 4 అంగన్వాడి కేంద్రం అందరికీ ఆదర్శంగా పనిచేస్తుందని అభినందించారు. సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలు, విద్యను అందిస్తూ పాఠశాలకు సంసిద్ధులను చేస్తున్నాము అని అన్నారు..5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయించుకుంటున్నాము అని తెలియజేశారు.. దానిలో భాగంగానే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకోవడం జరిగింది అని తెలిపారు..స్థానిక కౌన్సిలర్ ఏ ఎల్ ఎం ఎస్ సి ,కమిటీ చైర్మన్ రోజా రాణి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో ఎక్కువమంది పిల్లలు లబ్ధిదారులు ఉన్నారని, పాఠశాల భవనంలో రెండు రూములే ఉన్నందున చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారితో మాట్లాడి అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ..19, 20 వార్డుల పరిధిలో గల ఈ అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ సిబ్బంది మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు, సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు తెలిపారు. స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వ మే నెలలో సెలవులు ఇస్తూ టి హెచ్ ఆర్ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చినందున తల్లి బిడ్డలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, వేసవి నెలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, చల్లని వాతావరణంలో ఉంచుతూ వారి ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్,సి డి పి ఓ, కౌన్సిలర్స్ చేతుల మీదుగా పిల్లలందరికీ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి,ఎలకంటి విజయ్ కుమార్, పొన్నాల మనిషా, సూపర్వైజర్ అరుణ, పోషణ అభియన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎండి గౌసియా, ఆయా సునీత, విద్యా కమిటీ చైర్మన్ క్యాతం తేజశ్రీ, ఆశా కార్యకర్తలు రాజమణి, రమ, ఆర్ పి,లు రజిత,ఉమ, ఏ ఎల్ ఎం ఎస్ సి ,కమిటీ సభ్యులు చంకేసిఅనిత, గూడూరు రమ్య, చామంతుల మానస, పొనగంటి సహస్ర, బూస ప్రవళిక, మౌనిక, సిద్రా ముజాహిద్, నుస్రత్, సాజియా, ఆసిఫా, కవిత, సుస్మిత, దివ్య,శిరీష, సరిత, తల్లులు వారి పిల్లలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ వేణుగోపాలస్వామి స్వామి అధ్యయన బ్రహ్మోత్సవాలు ప్రారంభం

-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మంగళాశాసనాలు పొందండి
-ఆలయ అర్చకులు ఆరుట్ల మాధమూర్తి

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందుస్థాన్ మీడియా:

ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఆహ్వానం పలుకుతూ శనివారం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఏప్రిల్ 26, 2026 (ఆదివారం) నుండి మే 1, 2026 (శుక్రవారం) వరకు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వాహన సేవలు, వేద పారాయణాలు, అలంకరణలు, వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్య కార్యక్రమాలు ఇలా. ఏప్రిల్ 26: ఆదివారం: సాయంత్రం తొళ్ళక్కం అధ్యయనోత్సవారంభం ఏప్రిల్ 27: సోమవారం: ఉదయం 8 గంటలకు ప్రబోధ కి, ప్రబంధ సేవ కాలము తీర్థ ప్రసాద గోష్టి సాయంత్రం పరమ రథోత్సవం. ఏప్రిల్ 28: మంగళవారం: పుణ్యా వచనం యాగశాల ప్రవేశం అంకురారోపణ ధ్వజారోహణం (గరుడ ముద్ద) సాయంత్రం భేరి పూజ దేవత ఆహ్వానం హోమం బలిహరణం. ఏప్రిల్ 29: బుధవారం: ఉదయం 8గంటలకు ప్రబోతికి హోమం బలిహరణం సాయంత్రం 6 గంటలకు హోమం బలిహరణం రాత్రి 8 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం. ఏప్రిల్ 30: గురువారం:ఉదయం 8 గంటలకు ప్రబోధకి పూర్ణాహుతి, బలిహరణం, శ్రీ పుష్పయాగం, ద్వాదశ ఆరాధన.మే 1: శుక్రవారం: ఉదయం 8 గంటలకు ప్రబోధకి, సహస్ర తులసి అర్చన, బళ్ళు తిరుగుట



మొక్కులు చెల్లించుట స్వామి వారి తీర్థం జరుగుతాయని,ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని . గ్రామ పెద్దలు, యువత, భక్తులు కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ భజన మండలి , ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యులు పిలుపునిచ్చారు.భక్తి, సేవా భావంతో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని శ్రీ వేణుగోపాల స్వామి భజన మండలి తెలిపారు.

# రైతులకు వానాకాలం సాగు పట్ల అవగాహన





-చౌళ్ళపల్లి గ్రామాన్ని మూడేళ్లపాటు దత్తత

-విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా:

ఆత్మకూరు మండలం చౌళ్ళపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం సంయుక్తంగా వానాకాలం సాగుకు సమాయత్తం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దత్తత గ్రామం కార్యక్రమంలో భాగంగా చౌళ్ళపల్లి గ్రామాన్ని మూడేళ్లపాటు దత్తత తీసుకుని, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వడం, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించడం, పంటలలో చీడపీడల యాజమాన్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ. విజయ భాస్కర్ మాట్లాడుతూ, తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకొని జీలుగు, జనుము, పెసర వంటి పచ్చి రొట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలను పూత దశలో కలియదున్నుకోవడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని వివరించారు. అలాగే రాబోయే వానాకాలానికి రైతులు పంటమార్పిడి పద్ధతులను అనుసరించడం, తగిన రకాల ఎంపిక, చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు సరిగ్గా ఎలా సేకరించాలి అనే అంశంపై రైతులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి ప్రాధాన్యతను వివరించిన ఆయన, ఈ విధానంతో పంట మొదటి దశలో వచ్చే చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని చెప్పారు. ఇంకా డాక్టర్ బి. వెంకట రాజ్ కుమార్ మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న మరియు కూరగాయల పంటల్లో ఎరువుల యాజమాన్యం, సమయానుకూలంగా ఎరువుల వినియోగం వంటి అంశాలను వివరించారు. దత్తత గ్రామం కార్యక్రమంలో భాగంగా రైతులకు వేపనూనె, ట్రైకోడెర్మా వీరిడే, సుడోమోనాస్ వంటి జీవసార ఉత్పత్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ రాజేశ్వర రావు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి ప్రవళిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ సతీష్, అభ్యుదయ రైతులు మరియు రావేప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దమల్లారెడ్డి చెరువులో మహిళ మృతదేహం లభ్యం





-మృతురాలు గ్రామవాసి దూడ ఎల్లవ్వగా గుర్తింపు

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

భిక్కనూరు మండల పరిధిలోని పెద్దమల్లారెడ్డి గ్రామ చెరువులో శనివారం ఒక మహిళ మృతదేహం లభ్యమవ్వడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఘటన వివరాలలోకి వెళితే గ్రామ చెరువు వైపు వెళ్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పట్లూరి కొండల్ రెడ్డికి నీటిపై మృతదేహం తేలుతూ కనిపించింది. ఆయన వెంటనే అప్రమత్తమై గ్రామ పాలకవర్గానికి, భిక్కనూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీయించారు. స్థానికులు సేకరించిన సమాచారం మేరకు మృతురాలిని అదే గ్రామానికి చెందిన దూడ ఎల్లవ్వ (55) గా గుర్తించారు. ఆమె మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పెద్దమల్లారెడ్డి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మిర్యాలగూడ లో ఘనంగా చిరా కిడ్స్' డే కేర్ బ్రోచర్ ఆవిష్కరణ






-కేవీఆర్ విద్యాసంస్థల సమ్మర్ క్యాంప్ ప్రారంభం

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

మిర్యాలగూడ పట్టణంలో స్థానిక కృష్ణా కాలనీలోని కేవీఆర్ విద్యాసంస్థల కెవిఆర్ ఐఐటీ అకాడమీ ఽ ట్యూషన్ పాయింట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రొఫెషనల్ బేబీ సిట్టింగ్ ఽ డే కేర్ సెంటర్ చిరా కిడ్స్ బ్రోచర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. దీనితో పాటే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేసవి ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని సమ్మర్ స్పెషల్ క్యాంపు 2026 లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విచ్చేసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు డే కేర్ సదుపాయాలను అందించడానికి కేవీఆర్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి అలాగే హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ పాల్గొని యాజమాన్యానికి మరియు విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కాతోజు వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఏసీ క్యాంపస్, కృత్యాధార అభ్యసన యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, డ్యాన్స్ మరియు కరాటే క్లాసులతో ఈ డే కేర్ సెంటర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, నేటి నుండి ప్రారంభమైన సమ్మర్ స్పెషల్ క్యాంప్‌లో విద్యార్థులకు వేదిక్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మరియు ఐఐటీ ఫౌండేషన్ వంటి కోర్సుల్లో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఆసక్తి గల తల్లిదండ్రులు మరిన్ని వివరాలకు 7337362875 నంబర్‌ను సంప్రదించాలని యాజమాన్యం కోరింది.

# అష్ట లో టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా



మండలంలోని అష్ట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రజా పాలన-పల్లె ప్రగతి ప్రణాళిక 99 డేస్ లో భాగంగా శనివారం టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా టీబీ సూపర్వైజర్ లాలయ్య మాట్లాడుతూ..టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేస్తుందన్నారు. జ్వరాలు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు ఉంటాయన్నారు. దీంతో 79 మందిని ఎక్స్ రేలను తీసి వ్యాధి సోకినట్లయితే టీబీ నిర్ధారణ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్, ఉప సర్పంచ్ సుర్గుల సావిత్ర,మాజీ ఎంపీటీసీ సుర్గుల సునీత, గ్రామపంచాయతీ సెక్రటరీ గంగాధర్, ఎక్స్ రే టెక్నీషియన్ ముఖీద్, ఆశ కార్యకర్తలు లలిత, లక్ష్మీ తో పాటు తదితరులున్నారు.

## శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి 6 వేల విలువ గల గంట అందజేత..

-పైడా వనిత -శ్రీనివాస్ దంపతులు..



ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నటువంటి,శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి తన వంతు ఆర్థిక సహాయంగా 6,000 రూపాయల విలువ గల ఒక గంట పైడ వనిత- శ్రీనివాస్ దంపతులు, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమం లో పల్లెర్ల కిరణ్, పల్లెర్ల కరుణాకర్, గంధం సారయ్య, గంధం బాలస్వామి, పల్లెర్ల లలిత, గంధం మంగమ్మ, కర్రే లక్ష్మి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ ఇండ్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయండి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్



ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

మిర్యాలగూడ పట్టణంలో డబుల్ బెడ్రూమ్స్ ఇళ్ల మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మున్సిపాలిటీ, ఆర్‌డబి మరియు ఎలక్ట్రీసిటీ, అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూంలు కట్టించి నాణ్యత లోపంతో ఎవరికి ఇవ్వకుండా ప్రజాధనాన్ని మొత్తం వృధా చేసిందని అన్నారు. అతి త్వరలో లబ్దిదారులకు ఇళ్లను పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. కావున పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలి అని అదేశించారు. రోడ్లు, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ లాంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా పనులు పూర్తిచేయాలి అని సూచించారు. పనులను అధికారులు ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్, ఆర్‌డబి అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా రాగిరెడ్డి మంగారెడ్డి ఎన్నిక

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా



కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహించిన రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో మిర్యాలగూడ మండలం రాయిని పాలెం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రైతు హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాట పంథాను కొనసాగిస్తున్న మంగారెడ్డి ఎన్నిక రైతు ఉద్యమానికి మరింత బలం చేకూర్చనుందని స్థానిక రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో సమస్యలను గుర్తించి, రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన ఆయనకు ఈ బాధ్యత రావడం గర్వకారణంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన జాతీయ నాయకులు జులకంటి రంగారెడ్డి కి అలాగే రాష్ట్ర కమిటీ కి, నల్గొండ జిల్లా కమిటీ కి మంగారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతు సమస్యల పరిష్కారం కోసం మరింత శక్తివంతంగా పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతు సంఘం బలోపేతానికి, రైతుల సంక్షేమానికి కట్టుబడి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### రాజన్న కోడెల గోశాలకు.. పశుగ్రాసం అందజేసిన ఏఎస్ఐ దేవేందర్ రెడ్డి

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా



ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా, ప్రసిద్ధి చెందిన.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని, కోడెల గోశాలకు.. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా నిధులు నిర్వర్తిస్తున్న దేవేందర్ రెడ్డి 340 కట్టల పశుగ్రాసాన్ని.. రెండు డీసీఎంలు, ఒక ట్రాక్టర్ ద్వారా అందజేశారు. ముస్తాబాద్ మండలం, చికోడు గ్రామానికి చెందిన, దేవేందర్ రెడ్డి, తన వ్యవసాయ పొలంలోని.. పశుగ్రాసాన్ని రాజన్న ఆలయంలో ని గోశాలకు విరాళంగా అందించినట్లు పేర్కొన్నారు.

# బిజినెస్

## నేటితో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కథ ముగిసింది... లైసెన్స్ రద్దు చేసిన ఆర్బీఐ

- పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్సును రద్దు చేసిన రిజర్వ్ బ్యాంక్
- వెంటనే బ్యాంకింగ్ కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశం
- డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే ప్రధాన కారణం
- బ్యాంకును మూసివేయాలని హైకోర్టును ఆశ్రయించనున్న ఆర్బీఐ
- డిపాజిటర్లందరికీ డబ్బు చెల్లించేంత నగదు ఉందని వెల్లడి




ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రముఖ యూపీఐ ఆధారిత ఆర్థిక సేవల సంస్థ పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్సును రద్దు చేసింది. నేడు (ఏప్రిల్ 24వ తేదీన) పనివేళలు ముగిసిన తర్వాత ఈ రద్దు నిర్ణయం అమల్లోకి వస్తుందని ఆర్బీఐ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 22(4) కింద ఈ చర్యలు తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ నిర్ణయంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ తక్షణమే ఎలాంటి బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధం విధించింది. బ్యాంకును పూర్తిగా మూసివేసే (వైండింగ్ అప్) ప్రక్రియ కోసం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కూడా వెల్లడించింది. అయితే, డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్బీఐ భరోసా ఇచ్చింది. బ్యాంకు వద్ద ఉన్న డిపాజిటర్లందరికీ వారి డబ్బును తిరిగి చెల్లించేందుకు సరిపడా నగదు నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసింది. బ్యాంకు కార్యకలాపాలు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉండటం, యాజమాన్యం తీరు ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటం, లైసెన్స్ షరతులను ఉల్లంఘించడం వంటి కారణాలతో లైసెన్సును రద్దు చేసినట్లు ఆర్బీఐ వివరించింది. గతంలో 2022 మార్చి నుంచి కొత్త కస్టమర్ల చేరికపై, 2024 జనవరి నుంచి డిపాజిట్లు, టాప్-అప్‌లపై ఆర్బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా పూర్తిస్థాయిలో లైసెన్సును రద్దు చేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

## 'పేటీఎం బ్యాంక్' లైసెన్స్ రద్దు.. మరి యూపీఐ పనిచేస్తుందా?.. క్లారిటీ ఇచ్చిన కంపెనీ




ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రద్దు చేసింది. కస్టమర్ల వివరాల సేకరణలో లోపాలు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆంక్షల ప్రక్రియ చివరికి లైసెన్స్ రద్దుతో ముగిసింది. డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా బ్యాంక్ కార్యకలాపాలు సాగాయని ఆర్బీఐ ఈ నిర్ణయానికి గల కారణాలను స్పష్టం చేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు 2022లోనే మొదలయ్యాయి. తొలుత కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిషేధించింది. ఈ ఏడాది జనవరిలో ఆంక్షలను మరింత కఠినతరం చేస్తూ కొత్త డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలు, వ్యాలెట్ టాప్-అప్‌లను పూర్తిగా నిలిపివేసింది. 2024 మార్చి 15 నాటికి ఎలాంటి కొత్త నిధుల స్వీకరణను అనుమతించలేదు. దీంతో బ్యాంకింగ్ కార్యకలాపాలు దాదాపుగా స్తంభించిపోయాయి. అప్పటి నుంచి కేవలం ఖాతాల్లో ఉన్న నగదును విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది. తాజా లైసెన్స్ రద్దుతో బ్యాంక్ కార్యకలాపాలు అధికారికంగా ముగిసినట్లయింది. ఈ సందర్భంగా ఆర్బీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. "బ్యాంక్ యాజమాన్యం తీరు ప్రజా ప్రయోజనాలకు, డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకును కొనసాగించడానికి అనుమతించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు" అని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వన్97 కమ్యూనికేషన్స్, పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లో వరుసగా 51%, 49% వాటాలు ఉన్నాయి. 2015 ఆగస్టులో ఈ బ్యాంక్‌కు లైసెన్స్ లభించింది. నిబంధనల ప్రకారం ఈ బ్యాంక్ చిన్న మొత్తంలో డిపాజిట్లు స్వీకరించగలదు కానీ రుణాలు ఇవ్వలేదు. పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు తమ వ్యాపారంపై ఎలాంటి ఆర్థిక ప్రభావం చూపదని పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ స్పష్టం చేసింది. ఆర్బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం తన ప్రధాన చెల్లింపుల సేవలను బ్యాంకింగ్ విభాగం నుంచి వేరు చేసింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనుమతితో భాగస్వామ్య బ్యాంకుల ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను కొనసాగించడానికి అనుమతి పొందింది.

## జియో నుంచి రూ.459 ప్లాన్... ఇది ఎవరి కోసం అంటే...!




ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో, గేమర్లు మరియు యువతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 'జియో యూత్ అండ్ గేమింగ్ ప్లాన్' పేరుతో వచ్చిన ఈ ప్లాన్ ధరను రూ.459గా నిర్ణయించారు. డేటాతో పాటు గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను కూడా ఈ ప్లాన్‌లో అందిస్తున్నారు. ఈ ప్లాన్ వివరాల్లోకి వెళితే, రూ.459 రీచార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ సమయంలో వినియోగదారులకు మొత్తం 61 జీబీ హైస్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది. ఇందులో రోజుకు 2 జీబీ చొప్పున 56 జీబీ డేటాతో పాటు, అదనంగా మరో 5 జీబీ డేటా కూడా అందిస్తారు. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఈ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ ప్లాన్ ద్వారా జియో గేమ్స్, క్లౌడ్ గేమింగ్ యాక్సెస్‌ను మై జియో యాప్‌లో పొందవచ్చు. వీటితో పాటు మూడు నెలల పాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, స్నాప్‌చాట్‌ం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తాయి. ముఖ్యంగా, సుమారు రూ.35,100 విలువైన గూగుల్ జెమినీ ప్రో యాక్సెస్‌ను 18 నెలల పాటు ఉచితంగా అందిస్తుండటం ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. గేమింగ్, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను ఒకేచోట అందించడం ద్వారా యువత సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని జియో భావిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు మై జియో యాప్ లేదా జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్లాన్‌ను రీచార్జ్ చేసుకోవచ్చు.

## ఇదేం కొట్టుడు... 6 ఒవర్లలో 116 పరుగులు... ఒకే ఓవర్లో 6 ఫోర్లు!




ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

ఐపీఎల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య సృష్టించిన విధ్వంసానికి ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. అరుణ్ జైట్లీ స్టేడియంలో పరుగుల వరద పారింది. 265 పరుగుల భారీ లక్ష్యం నేపథ్యంలో... పవర్‌ప్లేలో ఈ జోడీ ఆడిన తీరు అసాధారణం. తొలి 6 ఓవర్లు ముగిసేసరికి పంజాబ్ వికెట్ నష్టపోకుండా 116 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 18 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్న అతను, ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ వేసిన ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో ప్రభ్‌సిమ్రాన్ విశ్వరూపం ప్రదర్శించాడు. ఆ ఓవర్‌లోని ఆరు బంతులను ఫోర్లుగా మలిచి ఏకంగా 24 పరుగులు రాబట్టాడు. స్లోయర్ బంతులు, ఫుల్ టాస్‌లు, షార్ట్ బాల్స్.. ఇలా బంతి ఎలా వేసినా బౌండరీ దాటించడమే పనిగా పెట్టుకున్నాడు. మరోవైపు, ప్రియాంశ్ ఆర్య కూడా దూకుడుగా ఆడి ప్రభ్‌సిమ్రాన్‌కు అద్భుతమైన సహకారం అందించాడు. చివరికి ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 26 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 76 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుట్ కాగా... ప్రియాంశ్ ఆర్య 17 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 43 పరుగులు చేసి వెనుదిరిగాడు. అయితే, ఈ మ్యాచ్‌లో ఒక విచారకర ఘటన చోటుచేసుకుంది. రెండో ఓవర్లో ప్రియాంశ్ ఆర్య కొట్టిన బంతిని క్యాచ్ పట్టే ప్రయత్నంలో ఢిల్లీ ఫీల్డర్ లుంగి ఎంగిడి తలకు తీవ్ర గాయమైంది. కింద పడే క్రమంలో అతని తల గట్టిగా నేలను తాకడంతో మైదానంలోనే కుప్పకూలిపోయాడు. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి అతడిని స్ట్రెచర్‌పై ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్టేడియంలో ఒక్కసారిగా నిశ్శబ్దం అలుముకుంది.

## వారు నా ప్రతిభను గుర్తించలేదు.. పాక్ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు




ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

పాకిస్థాన్ క్రికెటర్ జాఫర్ గోహర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. త్వరలో ఇంగ్లండ్ జాతీయ జట్టు తరఫున బరిలోకి దిగాలని భావిస్తున్నాడు. ఇప్పటికే ఈ లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌కు బ్రిటిష్ పౌరసత్వం ఉంది. లాహోర్‌లో జన్మించిన గోహర్ 2015లో పాకిస్థాన్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. చివరగా 2021లో న్యూజిలాండ్‌తో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. స్వల్పకాల అంతర్జాతీయ కెరీర్‌లో 2 వికెట్లు తీసి, 86 పరుగులు చేసిన గోహర్.. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 343 వికెట్లు తీసి, 3098 పరుగులు సాధించాడు. ఇలా దేశీయ క్రికెట్‌లో చక్కగా రాణిస్తున్నప్పటికీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తనను పట్టించుకోలేదని గోహర్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నాడు. ముఖ్యంగా ఏసీసీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ నేతృత్వంలోని బోర్డు, సెలక్షన్ కమిటీ తన ప్రతిభను గుర్తించలేదని బహిరంగ ఆరోపణలు చేశాడు. గోహర్ దేశీయ దేశవాళీ క్రికెట్‌తో పాటు ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. అయితే పాక్ సెలక్షన్ కమిటీ గోహర్ కౌంటీ ప్రదర్శనలను పరిగణలోకి తీసుకోలేదు. ఓ సెలెక్టర్ ఏకంగా గోహర్ కౌంటీ ప్రదర్శనలను చిత్తు కాగితాలపై లెక్కలంటూ తీసిపారేశాడు. దీంతో విసిగిపోయిన అతను ఇంగ్లండ్‌కు మకాం మార్చి, అక్కడ జాతీయ జట్టు అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నాడు. విదేశీ ఆటగాడిగా గ్లౌసెస్టర్‌షైర్ తరఫున నాలుగు సీజన్లు ఆడిన తర్వాత, అతడికి బ్రిటిష్ పౌరసత్వం జారీ చేయబడింది. ప్రస్తుతం మిడిల్సెక్స్ తరఫున స్థానిక ఆటగాడిగా ఆడుతున్నాడు. ఆ జట్టు తరఫున 164 పరుగులు చేసి, ఐదు వికెట్లు పడగొట్టి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. ఇంగ్లండ్ జట్టులో ప్రస్తుతం నాణ్యమైన స్పిన్ బౌలర్ల కొరత ఉంది. షోయబ్ బషీర్, రెహాన్ అహ్మద్, విల్ జాక్స్ వంటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ, స్థిరమైన ఎడమచేతి స్పిన్నర్ అవసరం ఉంది. ఈ నేపథ్యంలో గోహర్‌కు అవకాశం లభించే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. అవకాశం వస్తే సిద్ధంగా ఉంటానని గోహర్ స్పష్టం చేశాడు. ఇప్పటికే ఇంగ్లండ్ జట్టులో జోఫ్రా ఆర్చర్, బాయ్డ్ రాంకిన్, ఇయాన్ మోర్గాన్ వంటి ఇతర దేశాలకు చెందిన పలువురు ప్రముఖ ఆటగాళ్లు ఉన్న సంగతి తెలిసిందే.

# స్పోర్ట్స్

## అరుణ్ జైట్లీ స్టేడియంలో కేఎల్ రాహుల్ రికార్డుల మోత




ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సరికొత్త రికార్డులతో దుమ్మురేపాడు. నిలకడకు మారుపేరుగా నిలుస్తూనే, విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ముఖ్యంగా ఇవాళ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత ప్రదర్శన చేశాడు.

**152 పరుగులతో రికార్డ్**

ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోసిన రాహుల్, కేవలం 152 బంతుల్లోనే నాటౌట్‌గా నిలిచి, ఐపీఎల్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాటర్ గా రికార్డు పుటల్లోకెక్కాడు. అంతేకాదు, ఓవరాల్ గా ఐపీఎల్ చరిత్రలో మూడో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ (175లి), బ్రెండన్ మెకల్లమ్ (158లి) మాత్రమే అతని కన్నా ముందున్నారు. అంతేకాకుండా, పురుషుల టీ20 క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసింది కూడా రాహులే. గతంలో తిలక్ వర్మ 151 పరుగులు చేయగా, ఇప్పుడు 152 పరుగులతో రాహుల్ ఆ రికార్డును తన పేరిట లిఖించకున్నాడు.

## అలాంటి ప్రపంచాన్ని ఎప్పుడూ చూడలేదు: 'టాక్సిక్' పై రుక్మిణీ వసంత్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా



"కాంతార: ఏ లెజెండ్ చాప్టర్ 1" చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణీ వసంత్, ప్రస్తుతం యశ్ హీరోగా నటిస్తున్న "టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్" సినిమాలో నటిస్తున్నారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమా భారీతనం, తెరపై ఆవిష్కరించబోతున్న ప్రపంచం గురించి ఆమె వివరించారు. ఈ సినిమా రేంజ్ చాలా పెద్దదని, తానిప్పటి వరకు ఇంత భారీ చిత్రాన్ని చూడలేదని రుక్మిణీ అన్నారు. "దీని స్కేల్ నేను ఇప్పటివరకు చూడని స్థాయిలో ఉంది" అని ఆమె పేర్కొన్నారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్, హీరో యశ్ కలిసి ఓ సరికొత్త ప్రపంచాన్ని నిర్మిస్తున్నారని ఆమె ప్రశంసించారు. "మా డైరెక్టర్ గీతూ, స్టార్ యశ్ నిర్మిస్తున్న ప్రపంచం చాలా విస్తృతమైనది, కొత్తది. ఇది నాకు చాలా మార్గదర్శకంగా అనిపిస్తోంది. ఈ కొత్త ప్రపంచానికి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆమె తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ, రుక్మిణీ వసంత్, అక్షయ్ ఒబెరాయ్ వంటి భారీ తారాగణం ఉంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, హిందీతో పాటు పలు అంతర్జాతీయ భాషల్లో విడుదల చేయనున్నారు. "టాక్సిక్" సినిమాతో పాటు, రుక్మిణీ వసంత్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' (పేరు పరిశీలనలో ఉంది) చిత్రంలో కూడా నటిస్తున్నారు. మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఆమె చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది.

## 'ఠాగూర్' సినిమా చేజారడం బాధించింది: రాజశేఖర్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా



మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఠాగూర్' చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై యాంగ్రీ హీరో రాజశేఖర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి ఈ సినిమా రాజశేఖర్ చేయాల్సిందట. తమిళంలో విజయ్ కాంత్ నటించిన 'రమణ' చిత్రం చూడగానే, ఆ కథ రాజశేఖర్ కు బాగా నచ్చింది. ఆ రీమేక్ హక్కులను తానే సొంతం చేసుకోవాలని గట్టిగా ప్రయత్నించారట. కొన్ని రాజకీయ, వ్యాపార కారణాల వల్ల ఆ కథ చిరంజీవి, నిర్మాత మధు వద్దకు వెళ్ళింది. చివరకు వినాయక్ దర్శకత్వంలో అది 'ఠాగూర్'గా మారి ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. దీని పై రాజశేఖర్ మాట్లాడుతూ... "ఆ సినిమా నేను చేసి ఉంటే నా కెరీర్ మరోలా ఉండేది. అవకాశం చేజారడం అప్పట్లో బాధ కలిగించినా, చిరంజీవి ఆ పాత్రకు పూర్తి న్యాయం చేశారు" అని భావోద్వేగానికి లోనయ్యారు.

# 'హ్యాపీరాజ్' ( అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!


ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా




జీవీ ప్రకాశ్ కుమార్ తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలను .. పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. ఆయన సినిమాలకి ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన తాజా చిత్రంగా రూపొందినదే 'హ్యాపీరాజ్'. మరియా రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమా, మార్చి 27వ తేదీన థియేటర్లకు వచ్చింది. తెలుగు ఆడియన్స్ ను కూడా పలకరించిన ఈ సినిమా, ఈ రోజు నుంచి ' అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. హ్యాపీరాజ్ (జీవీ ప్రకాశ్ కుమార్) ఓ మారుమూల గ్రామానికి చెందిన యువకుడు. అతని తండ్రి (జార్జ్ మరియన్) ఓ బడిపంతులు. అతని రూపం కారణంగా అందరూ 'గుర్రం గుడ్డు' అంటూ ఆటపట్టిస్తుంటారు. ఆ మాటలను పట్టించుకోకండా అతను తన పని తాను చేసుకు వెళుతుంటాడు. తనని ఏ అమ్మాయి ప్రేమించకపోవడానికి .. పెళ్లి చేసుకుంటానని ముందుకు రాకపోవడానికి తన తండ్రియే కారణమని హ్యాపీరాజ్ భావిస్తాడు. ఈ సమస్య నుంచి తాను గట్టెక్కాలంటే, తన తండ్రి ఎవరనేది తెలియని చోటుకు వెళ్లాలని నిర్ణయించుకుంటాడు. అలా బెంగుళూర్ వెళ్లిన హ్యాపీరాజ్, అక్కడ ఒక సంస్థలో జాబ్ సంపాదిస్తాడు. తన టాలెంట్ తో ఎదుగుతూ, 'కావ్య' (గౌరీప్రియ)ను ముగ్గులోకి దింపుతాడు. కావ్య తండ్రి రాజీవ్ (అబ్బాస్) శ్రీమంతుడు. హ్యాపీరాజ్ టాలెంట్ గురించి తెలుసుకున్న రాజీవ్, తన కూతురును అతనికిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకుంటాడు. అతని పేరెంట్స్ ను పిలిపించమనీ .. పెళ్లి గురించి మాట్లాడదామని అంటాడు. దాంతో హ్యాపీరాజ్ అయోమయంలో పడతాడు. తన పేరెంట్స్ పల్లెటూరుకు చెందినవాళ్లు. సిటీ కల్చర్ గురించి పెద్దగా తెలియని వాళ్లు. ముఖ్యంగా తన తండ్రి రూపాన్ని చూసి రాజీవ్ వాళ్లు ఏమనుకుంటారోనని ఆందోళన చెందుతాడు. తన తండ్రి కారణంగా ఈ పెళ్లి సంబంధం కూడా చెడిపోవడం ఖాయమని భావిస్తాడు. రాజీవ్ .. కావ్య మాట కాదనలేక ఊరు నుంచి వాళ్లను రప్పిస్తాడు. అప్పుడు ఏం జరుగుతుంది? ఆ సంఘటనతో కథ ఎలాంటి మలుపు తిరుగుతుంది? పెళ్లి విషయంలో హ్యాపీరాజ్ - కావ్యలకు ఎదురయ్యే సవాళ్లు ఎలాంటివి? అనేది కథ. కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులు ఎవరనేది చెప్పుకోవడానికి సిగ్గుపడుతూ ఉంటారు. వీధుల్లో వాళ్లతో కలిసి నడవడానికి ఇబ్బందిపడుతూ ఉంటారు. తమ స్నేహితులకు వాళ్లను పరిచయం చేయడానికి నామోషీగా ఫీలవుతారు. వాళ్లకి దూరంగా ఎగరాలని ఆశపడతారు. అలాంటి ఆలోచనలతో పెరిగిన ఒక కొడుకు కథ ఇది. ఇక చాలామంది జీవితంలో కష్టపడే పైకొస్తారు. కానీ జీవితంలో సక్సెస్ అయిన తరువాత తమ మూలలను మరిచిపోతారు. మోడ్రన్ కల్చర్ మోజులో బ్రతుకుతూ, దానికి దూరంగా బ్రతుకుతున్న వారిని చిన్నచూపు చూస్తుంటారు. డబ్బు ద్వారానే గౌరవం దక్కుతుందని భావిస్తారు .. డబ్బున్న వారితోనే స్నేహాన్ని కోరుకుంటూ ఉంటారు. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేంత వరకూ స్టేటస్ గురించి మాత్రమే ఆలోచించే ఒక తండ్రి కథ ఇది. విభిన్నమైన స్వభావాలు కలిగిన మనుషుల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. పల్లెటూరు మనుషుల జీవన విధానాన్ని .. పట్నం మనుషుల లైఫ్ స్టైల్ ను అద్దంలో చూపించే ప్రయత్నం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు పల్లెల్లోనే మనుగడ కొనసాగిస్తున్నాయి. పట్నాల్లో అవి అవమానానికి గురవుతున్నాయనే విషయాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. హీరో ఫ్యామిలీ అంతా పట్నానికి తరలిరావడం .. హీరోయిన్ ఫ్యామిలీ అంతా పల్లెటూరికి వెళ్లడం వంటి సందర్భాలు, అక్కడ నడిచిన సన్నివేశాలు మనసుకు హత్తుకుపోతాయి. ఈ క్రమంలో వచ్చే హీరో తండ్రి ఫ్లాష్ బ్యాక్, మరింత లోతుగా నాటుకుంటుంది. సమస్యను అర్థం చేసుకోవడమే పెద్దరికం .. దానిని పరిష్కరించడం కోసం తన ఇగోను సైతం పక్కన పెట్టడమే పెద్దరికం అంటూ సాగే సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను బలంగా పట్టుకుంటాయి. డబ్బు .. చదువు .. అందమైన రూపం చూసి గౌరవించడం కరెక్టు కాదు. ఆదుకునే మనసు .. సాయం చేసే గుణం .. మానవత్వాన్ని కలిగి ఉండటమే నిజమైన మనిషి లక్షణమనే సన్నివేశాలు ఆలోచింపజేస్తాయి. పిల్లలు ఎదుగుతూ ఉంటే, తమ పిల్లలని చెప్పుకుని పేరెంట్స్ మురిసిపోతుంటారు. ఎంత ఎదిగినా తన తల్లిదండ్రులు ఎవరనేది గర్వంగా చెప్పుకోవడమే పిల్లల నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనమంటూ ఇచ్చిన సందేశం ఆకట్టుకుంటుంది. జీవీ ప్రకాశ్ కుమార్ .. గౌరీప్రియ నటన బాగుంది. చాలాకాలం తరువాత రీ ఎంట్రీ ఇచ్చిన అబ్బాస్ కీ , మంచి రోల్ పడిందనే చెప్పాలి. జార్జ్ మరియన్ పాత్ర ఈ సినిమా మొత్తానికి కీలకమని చెప్పాలి. ఆయన చేసిన చెప్పుకోదగిన పాత్రలలో ఇది ఒకటిగా నిలిచిపోతుంది. ఆయన నటన ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది. మదన్ క్రిస్టోఫర్ ఫొటోగ్రఫీ .. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం .. సెల్వ ఎడిటింగ్ ఫరవాలేదు. లవ్ .. సున్నితమైన భావోద్వేగాలు .. కామెడీ .. తండ్రీకొడుకుల మధ్య సాగే ఎమోషన్స్ .. విలేజ్ – సిటీ నేపథ్యాలలో నడిచే బలమైన సన్నివేశాలు .. మనసును తడిచేసే క్లైమాక్స్ .. యూత్ కి అవసరమైన సందేశం కారణంగా ఈ సినిమా మంచి మార్కులు కొట్టేస్తుంది. ఫ్యామిలీతో కలిసి చూడదగిన కంటెంట్ అనే చెప్పాలి.

# 'నా పేరు కరసామి'.. పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ధనుష్ 'కర' టీజర్ రిలీజ్

ఏప్రిల్ 25 కామారెడ్డి హిందూస్థాన్ మీడియా




విలక్షణ నటుడు ధనుష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కర'. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమా కథాంశాన్ని, హీరో పాత్ర తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. "పంటో.. గడ్డో, పాపమో.. పుణ్యమో, తను నాటింది.. తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది. అంత కంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి. నా పేరు కరసామి" అంటూ ధనుష్ చెప్పే సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి. తనపై పడిన నిందను తుడిచివేసి, తన వారిని కాపాడుకునే ఓ యువకుడి ప్రయాణమే ఈ సినిమా అని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్ పాత్ర పోషిస్తున్న ధనుష్, ఇందులో పలు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఒకవైపు సమస్యలతో సతమతమయ్యే యువకుడిగా, మరోవైపు ఎమోషన్స్‌ను అదుపులో పెట్టుకున్న పరిణతి చెందిన వ్యక్తిగా ఆయన నటనలో వేరియేషన్స్ ఆకట్టుకోనున్నాయి. కుష్మిత గణేష్ సమర్పణలో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ధనుష్ సరసన 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగింది. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలంగా నిలిచింది. థేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను మరో స్థాయిలో నిలబెట్టింది. కె.ఎస్. రవికుమార్, కరుణాస్, జయరామ్, పృథ్వీ పాండియరాజన్, సూరజ్ వెంజరమూడు, ఎం.ఎస్. బాస్కర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. త్వరలోనే చిత్ర ట్రైలర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Publisher: AKULA SWATHI , printed at SUNDAY PRINTING PRESS, FLAT. NO.363B,1st FLOOR,MADHAVARAM NAGAR COLONY ,RANGAREDDY, TELANGANA - 500072 .
Published at H.NO.15-56/1, Village & Mandal CHERIAL , SIDDIPET District ,Telangana state - 506223, Editor :THADEM PRASHANTH Cell :9000306455